

ద్వితీయ ఇంటర్ పరీక్షకు 622 మంది గైర్హాజరు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఇంటర్ ద్వితీయ సంవత్సరం తొలి పరీక్ష శనివారం ప్రారంభమైంది. జిల్లాలో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా ద్వితీయ ఇంటర్ మొదటి రోజు తెలుగు, సంస్కృతం పరీక్షలు జరిగాయి. 83 కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షలకు 19,417మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా, 18,799 మంది హాజరయ్యారు. పరీక్షలకు 622 మంది గైర్హాజరయ్యారు. వీరిలో జనరల్ గ్రూపు విద్యార్థులు 18,221 మంది రాయాల్సి ఉండగా, 17,648 మంది హాజరయ్యారు. ఒకేషనల్ విద్యార్థులు 1196 మంది హాజరు కావాల్సి ఉండగా, 1151 మంది రాశారు. ద్వితీయ ఇంటర్ తొలిరోజు పరీక్షలో ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని ఇంటర్ బోర్డు ప్రాంతీయ అధికారి (ఆర్ఐఒ) ప్రగడ దుర్గారావు తెలిపారు.

లక్ష్యసాధనలో బ్యాంకర్ల తోడ్పాటు తప్పనిసరి

కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్



మాట్లాడుతున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించడానికి బ్యాంకులకు నిర్ధేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి బ్యాంకర్లు తోడ్పాటు అందించాలని, లక్ష్యాలను కచ్చితంగా చేరుకోవాలని కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్ ఆదేశించారు. కలెక్టరేటులో జిల్లా సంప్రదింపుల కమిటీ (డిసిసి), జిల్లా స్థాయి సమీక్ష కమిటీ (డిఎల్ఆర్‌సి) సమావేశంలో భాగంగా శనివారం బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై లబ్ధిదారులకు విస్తృతంగా అవగాహన కల్పించి లక్ష్య సాధనకు తోడ్పాటు అందించాలన్నారు.

అర్హత కలిగిన లబ్ధిదారులకు విరివిగా రుణాలు అందించడంలో అలసత్వం ఉండరాదన్నారు. జిల్లాల్లో ఈ ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ సంబంధిత, ప్రాధాన్యత, అప్రాధాన్యత రంగాలు, ఎంసిఎంఇ కలుపుకుని 5,20773 మందికి రూ.10,577 కోట్ల రుణాలు అందజేశామని, 102 శాతం ప్రగతి సాధించామని పేర్కొన్నారు. స్వయం ఉపాధి శిక్షణకు సంబంధించి 749 మంది వివిధ రకాల శిక్షణలు తీసుకున్నారని, ఈ సంఖ్యను ఈ ఏడాదికి రెట్టింపు చేయాలని ఆదేశించారు. వ్యవస్థాపకత అవగాహన కార్యక్రమాల్లో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలను గుర్తించి శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. గడిచిన ఏడాది 148 అవగాహనా సదస్సులు నిర్వహించామని, 3948 మంది హాజరయ్యారని అధికారులు పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం (పిఎంఇజిపి) కింద జిల్లాకు 771 యూనిట్లు మంజూరు చేయాలని లక్ష్యం కేటాయించగా, 273 యూనిట్లు మంజూరు చేసి రుణాలు పంపిణీ చేశామని చెప్పారు. స్టాండప్ ఇండియా పథకానికి సంబంధించి లక్ష్యాలను పూర్తిస్థాయిలో చేరుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి మైక్రోఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్‌ప్రయిజెస్ స్కీమ్ కింద 951 దరకాస్తులు రాగా, అర్హత లేని 289 తిరస్కరించి మిగిలిన 63 శాతం లక్ష్యాలను సాధించగలిగామన్నారు. ముద్రా పథకం కింద 2023 డిసెంబరు 31 నాటికి శిశు, కిషోర్, తరుణ కేటగిరిల్లో 83,956 మందికి, రూ.56 కోట్ల వరకూ రుణాలు మంజూరు చేశామని చెప్పారు. ఇంకా పెండింగ్ ఉన్న దరఖాస్తులను పరిశీలన చేసి అర్హత కలిగిన వారికి రుణాలు మంజూరు చేయాలన్నారు. ప్రధానమంత్రి ఫార్మలైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ (పిఎంఎఫ్ఎంఇ) కింద 310 యూనిట్ల మంజూరు లక్ష్యంగా కేటాయించగా, ఇప్పటివరకు 88 యూనిట్లను మంజూరు చేశామన్నారు. బ్యాంకుల్లో పెండింగ్ ఉన్న దరఖాస్తులను పరిశీలించి రుణాల మంజూరుకు కృషి చేయాలన్నారు. ఎసిపి 2023-24 యాక్షన్ ప్రణాళిక ప్రకారం పూర్తిస్థాయిలో రుణాలను మంజూరు చేయాలన్నారు. సిసిఆర్‌సి కార్డు కలిగిన రైతులకు రుణాల మంజూరును లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. లీడ్ బ్యాంకు మేనేజర్ ఎం.సూర్యకిరణ్ అధ్యక్షత వహించిన సమావేశంలో యూనియన్ బ్యాంకు రీజనల్ మేనేజర్ ఎం.వి. తిలక్, నాబార్డు ఎజిఎం వరప్రసాద్, డిఆర్‌డిఎ పీడీ విద్యాసాగర్, జిల్లా వ్యవసాయ శాఖాధికారి కె.శ్రీధర్, పశుపశుసంవర్ధకశాఖ జెడి కిషోర్, ఫిషరీస్, ఇండస్ట్రీస్ డిడిలు శ్రీనివాసరావు, ఉమామహేశ్వరరావు, డుమా పీడీ చిట్టిరాజు, డిసిసిబి సిఇఒ వరప్రసాద్, ఎపిజివిబి అర్.ఎం.రాఘవేంద్ర పాల్గొన్నారు.

8న చంద్రబాబు రాక



సభాస్థలిని పరిశీలిస్తున్న రవికుమార్, శిరీష

ప్రజాశక్తి- పలాస

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ఈ నెల 8న పలాస వస్తున్నట్లు టిడిపి జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష తెలిపారు. ఈ మేరకు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో హెలీప్యాడ్, గౌతు నివాసగృహం వద్ద బహిరంగ సభ ఏర్పాటుకు శనివారం స్థానిక నాయకులతో కలిసి స్థలాన్ని శనివారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పలాసలో నిర్వహించనున్న ప్రజా గళం కార్యక్రమానికి చంద్రబాబు హాజరు అవుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా మహిళల సమస్యలు, వారి అభివృద్ధి వంటి అంశాలు, మహిళలతో ముఖాముఖి వంటి ఉంటాయన్నారు. కార్యక్రమంలో టిడిపి పలాస నియోజకవర్గ సమన్వయకర్త యార్లగడ్డ వెంకన్న చౌదరి, రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు, బి.నాగరాజు, టిడిపి మండల అధ్యక్షుడు కుత్తుం లక్ష్మణ్‌కుమార్, డొక్కారి శంకర్, కొవ్వూరు సురేష్‌కుమార్ పాల్గొన్నారు. అనంతరం టిడిపి కార్యాలయంలో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. చంద్రబాబు పర్యటను విజయవంతం చేయాలని కోరారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొన్న కార్యకర్తలకు ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో రాబిన్‌శర్మ, టీమ్ అజెయ్ పాల్గొన్నారు.



ప్రారంభించిన మంత్రి అప్పలరాజు

నేడు పల్స్‌పోలియో



ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేసే కార్యక్రమం ఆదివారం నిర్వహించనున్నారు. అలాగే సోమ, మంగళవారాల్లో మాపప్ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది చేయనున్నారు. జిల్లాలో 1,79,984 మంది ఐదేళ్లలోపు వయసుగల పిల్లలు ఉన్నారని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది గుర్తించారు. వారి కోసం 1232 పోలియో బూత్‌లు, 50 ట్రాన్సిట్ బూతులు ఏర్పాటు చేశారు. అలాగే 78 మొబైల్ టీములు, 121 సూపర్‌వైజర్ బృందాలుగా ఏర్పడి కార్యక్రమాన్ని పూర్తి చేయనున్నారు. పల్స్‌పోలియో కార్యక్రమానికి 3,12,000 డోసులు పోలీయో చుక్కలను సిద్ధం చేశారు. గ్రామాల్లో, పట్టణ ప్రాంతాల్లో బూత్‌లను ఏర్పాటు చేసి ఆరోగ్య కార్యకర్తలు, ఆశ, అంగన్వాడీ, పాఠశాలల ఉపాధ్యాయులు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయనున్నారు. మొబైల్ టీములు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి అన్ని సంచార జాతుల వారి పిల్లలకు, ఇటుక బట్టీలు నిర్వహించే వారి పిల్లలకు, నిర్మాణ స్థలాలు, మత్స్యకార గ్రామాల్లో వంద శాతం లక్ష్యంగా విజయవంతం చేయడానికి ఏర్పాట్లు చేశారు. ఉదయం కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి.మీనాక్షి ప్రారంభించి పోలియో చుక్కలు వేయనున్నారు.

వివేకా హత్య కేసులో జగన్ పాత్రపై విచారణ జరగాలి

టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్



కూన రవికుమార్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన వివేకానందరెడ్డి హత్య కేసులో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాత్రపై సమగ్ర విదారణ జరగాలని, ఆయనను హతమార్చింది ఎవరనేది నిగ్గు తేల్చాలని టిడిపి జిల్లా అధ్యక్షులు కూన రవికుమార్ డిమాండ్ చేశారు. నగరంలోని జిల్లా టిడిపి కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడారు. వివేకానంద రెడ్డి హత్య తరువాత గొడ్డలి పోటుతోనే బాబాయి చనిపోయారని అంత కచ్చితంగా ఎలా చెప్పారో నిజం బయట పెట్టాలన్నారు. అలాగే సిబిఐ విచారణ కోరుతూ పిటిషన్ వేస్తానని సునీత చెపితే... ఎందుకు నిలువరించారో ప్రజలకు తెలిజేయాలన్నారు. అలాగే ఆయన మొదట సిబిఐ విచారణ కోరి తరువాత ఎందుకు వద్దన్నారో రాష్ట్ర ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. వివేకా ఎలా చనిపోయారో ఆయనకు తెలిసినా, గోప్యతను ఎందుకు పాటిస్తున్నారని ప్రశ్నించారు. నిందితులను ఎందుకు రక్షించాలనుకుంటున్నారో బహిరంగ పర్చాలన్నారు. తండ్రికి న్యాయం చేయాలని కూతురు పోరాడుతుంటే ఆమెపై వైసిపి నాయకులు ఎదురు దాడి ఎందుకు చేస్తున్నారన్నారు. నిజం బయటకు రాకుండా సిఎం జగన్ ఆపుతున్నారని ఆయన చెల్లెలే చెపుతున్నారని, ఆమెకు ఏం సమాధానం చెపుతారని ప్రశ్నించారు. ఇప్పటికైనా వైసిపి శవ రాజకీయాలు మానుకుని తండ్రిని కోల్పోయిన ఆడ బిడ్డకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

కిడ్నీ వ్యాధులపై విస్తృత ప్రచారం

జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా



పోస్టర్‌ను అందజేస్తున్న జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

కిడ్నీ వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండేందుకు వీలుగా విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. న్యాయ సేవాధికార సంస్థ ముద్రించిన పోస్టరును ప్రజారవాణాశాఖ అధికారి విజయ్‌కుమార్‌కు శనివారం అందజేశారు. ప్రచారంలో భాగంగా పోస్టర్లను బస్సులకు వెనక బాగాన అతికించి విస్తృత ప్రచారానికి తోడ్పాటు అందించాలన్నారు. ప్రాథమిక దశలోనే కిడ్నీ వ్యాధిని గుర్తించడం ఎలా అనే అంశంపై వాల్ పోస్టరును రూపొందించామన్నారు. జిల్లాలో మారుమూల ప్రదేశాలకు వెళ్లే ఆర్‌టిసి బస్సుల వెనుక అంటించడం వల్ల ప్రజలను మరింత చైతన్య పరచడానికి వీలవుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు, ఆర్‌టిసి పిఆర్ఒ సుమన్ పాల్గొన్నారు.

వికలాంగులకు అండ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

వికలాంగులకు శిక్షణ, ఉపాధి కల్పన లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం దివ్యాంగన్ కౌశ్ వికాస్, రాజ్‌గారి సేతు పథకాలను రూపొందించిందని, వీటిని సద్వినియోగం చేసుకునేందుకు నమోదు చేసుకునేందుకు డిజిటల్ పోర్టల్‌ను రూపొందించిందని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు తెలిపారు. జిల్లా న్యాయ సదన్‌లో వికలాంగులకు శనివారం న్యాయ అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం వికలాంగులకు నైపుణ్య శిక్షణ అందిస్తుందని అన్నారు. న్యాయవాది అన్నెపు భువనేశ్వరావు వికలాంగులకు రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వాలు అమలు చేస్తున్న చట్టాలను గురించి అవగహన కల్పించారు. కార్యక్రమంలో వికలాంగులశాఖ ఎడి కవిత, నర్మజ, న్యాయవాది గేదెల ఇందిరాప్రసాద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సన్యాసినాయుడు



ప్రారంభిస్తున స్పీకర్ సీతారాం

ఆర్‌బికెల ద్వారా విస్తృత సేవలు

శాసనసభ స్పీకర్ సీతారాం

ప్రజాశక్తి- బూర్జ

రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గతంలో ఏ ప్రభుత్వమూ చేయని విధంగా అద్భుతమైన సేవలు అందిస్తుందని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. బూర్జలో రూ.21.80 లక్షల నిధులతో పనులు పూర్తి చేసిన రైతు భరోసా కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాగుకు పూర్తిస్థాయిలో చేయూత అందిస్తున్న ఘనత సిఎం జగన్ నేతృత్వంలో వైసిపి సర్కార్‌కు దక్కుతుందన్నారు. రైతు భరోసా కేంద్రాలను నెలకొల్పి పంట సాగుకు ఆర్థికసాయం అందిస్తూ... రైతులకు అన్ని విధాల చైతన్యపరిచే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి గ్రామంలోనూ వ్యవసాయ, విద్య పూర్తి చేసుకున్న విద్యవంతులను రైతులకు పూర్తిసాయం అందించేందుకు ఉద్యోగులుగా నియమించిందన్నారు. వీరి ద్వారా పంట ప్రారంభం నుంచి ఫలం చేతికొచ్చినంత వరకు రైతులకు చేదోడు వాదోడుగా నిలుస్తున్నారన్నారు. సబ్సిడీతో కూడిన ఎరువులు పంపిణీ నుంచి రైతులు పండించే పంటలకు మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. ప్రభుత్వమే రైతు భరోసా కేంద్రాల ద్వారా పంటలను కొనుగోలు చేస్తుందన్నారు.

కార్యక్రమంలో అల్లిన సర్పంచ్ జడ్డు మహేశ్వరరావు, జెడ్‌పిటిసి బెజ్జిపురపు రామారావు, మండల పార్టీ అధ్యక్షులు, టిట్కో రాష్ట్ర డైరెక్టర్ ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపిపి బుడుమూరు సూర్యారావు, పిఎసిఎస్ అధ్యక్షులు బగాది నారాయణమూర్తి, డిసిఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు పాల్గొన్నారు.

ఇంటింటికీ తాగునీరు

మండలంలోని అల్లెన పంచాయతీ కిలంతరలో రూ.1.13 కోట్ల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ తాగునీటి కుళాయిలను ప్రారంభించారు. అలాగే అల్లినలో గడపగడపకు మన ప్రభుత్వం నిధులు రూ.20 లక్షలతో పనులు పూర్తి చేసిన సిసి రోడ్లను ప్రారంభించారు. అలాగే జగనన్న లేవుట్‌లో నూతనంగా నిర్మించిన గృహాలను ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ జడ్డు మహేష్, గిరడ రమణ, గిరడ పట్టాభి మజ్జి రామారావు వండాన జనార్ధనరావు పాల్గొన్నారు.

సమీకృత కలెక్టరేట్ పనులు వేగవంతం

కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్



వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

సమీకృత కలెక్టర్ కార్యాలయ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ మజనీర్ జిలానీ సమూన్ ఆదేశించారు. జిల్లా కేంద్రంలో నిర్మాణంలో ఉన్న సమీకృత కలెక్టర్ కార్యాలయ భవన సముదాయాన్ని జెసి ఎం.నవీన్, రోడ్లు, భవనాలశాఖ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఫిబ్రవరి 17న పర్యటనలో నాటి పనుల్లో పురోగతి, నిర్దేశించిన పనులపై ఆరాతీశారు. నాణ్యతలో రాజీ లేకుండా పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ఆయన వెంట జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు, ఆర్అండ్‌బి ఎస్ఇ జాన్ సుధాకర్, ఇఇ రవినాయక్, డిఇఇ ఎం.ఎల్.వి.సాగర్, ఎఇఇ పి.టి.రాజు, కాంట్రాక్టర్ ప్రసాద్ ఉన్నారు.

శాశ్వత భవనాలకు కృషి

సంవర్ధకశాఖ మంత్రి అప్పలరాజు

ప్రజాశక్తి- పలాస

ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భావనాలు కట్టించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానిదేనని పశుసంవర్ధకశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద రూ.1.08 కోట్లతో నిర్మించిన ఉప ఖజానా కార్యాలయాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యోగులు, ప్రజల సౌకర్యార్థం ఉప ఖజానా కార్యాలయ భవనం నిర్మించినట్లు వివరించారు. ఉప ఖజానా కార్యాలయ సేవలు సక్రమంగా వినియోగించుకోవాలని కోరారు. గత పాలకుల హయాంలో చాలీచాలని వసతులతో ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. జగన్ ప్రభుత్వం తీసుకొచ్చిన సచివాలయ వ్యవస్థలో ఉద్యోగుల ప్రజల ఇబ్బందులు తొలగించడానికి లక్షల రూపాయల బడ్జెట్‌తో అన్ని హంగులతో ప్రభుత్వ కార్యాలయాలను నిర్మిస్తున్నారన్నారు. టిడిపి పాలనా కాలంలో పంచాయతీలో సర్పంచ్ కూర్చోవడానికి కుర్చీ కూడా లేని పరిస్థితులు ఉండేవని గుర్తుచేశారు. సచివాలయ పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించి ప్రారంభిస్తున్నామని వివరించారు. ప్రజలకు అన్ని సౌకర్యాలతో కార్యాలయాలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో పలాస ఆర్డిఓ డాక్టర్ భరత నాయక్, శ్రీకాకుళం ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ట్రెజరర్ సిహెచ్.రవికుమార్, శ్రీకాకుళం అసిస్టెంట్ ట్రెజరీ అధికారులు ఎ.తవిటన్న, పి.గోగరాజు, పలాస ఎస్‌టిఒ లక్ష్మీపురం రామారావు, పలాస మార్కెట్ కమిటీ చైర్మన్ పి.వి.సతీష్, పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల చిట్టి పాల్గొన్నారు.

హోదాపై ప్రశిస్తే అరెస్టులా?

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ఎపికి ప్రత్యేక హోదా, విభజన హామీలను అమలు చేయాలని కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని నిలదీయాలని కోరుతూ చేపట్టిన చలో సిఎం క్యాంపు కార్యాలయం కార్యక్రమాన్ని ప్రభుత్వం అడ్డుకుంటూ అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని యువజన, విద్యార్థి సంఘాల నాయకులు ఆరోపించారు. రాష్ట్రస్థాయిలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు, ప్రత్యేక హోదా సాధన సమితి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను అరెస్టు చేయడం అన్యాయమన్నారు. నగరంలోని క్రాంతి భవన్‌లో , ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి హరీష్, ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి జిల్లా అధ్యక్షులు జి.నర్సునాయుడు, ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు శనివారం మాట్లాడారు. ప్రధాని మోడీ తిరుపతి సభలో ప్రత్యేక హోదా ఇస్తామని చెప్పిన వాగ్దానాన్ని అమలు చేయాలని అడిగితే అక్రమ కేసులు పెట్టడం సరికాదన్నారు. కేంద్రం మెడలు వంచి హోదా తీసుకొస్తానని చెప్పిన సిఎం జగన్మోహన్‌రెడ్డి వంచించి ఐదేళ్లు కాలక్షేపం చేశారన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి.చందు, ఎఐవైఎఫ్ నాయకులు అరవింద్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న విద్యార్థుల సంఘ నాయకులు

టిక్కెట్ల టెన్షన్



ప్రజాశక్తి- శ్రీకాకుళం ప్రతినిధి

ఎన్నికల నోటిఫికేషన్ సమీపిస్తుండటంతో వైసిపి, టిడిపిల్లో టిక్కెట్ల టెన్షన్ మొదలైంది. జిల్లాలోని ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు గాను టిడిపి మూడు స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించి పోరుకు సై అంది. వైసిపి మాత్రం ఇప్పటివరకు ఒక్క సీటుకూ అభ్యర్థిని ప్రకటించలేదు. ఇచ్ఛాపురం, టెక్కలి నియోజకవర్గాలకు సమన్వయర్తలుగా పిరియా విజయ, దువ్వాడ శ్రీనివాస్, శ్రీకాకుళం ఎంపీ స్థానానికి సమన్వయకర్తగా పేరాడ తిలక్‌ను నియమిస్తూ పార్టీ ఇటీవల జాబితాను వెలువరించింది. అయితే వారెవరూ అభ్యర్థులు కారంటూ ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి వాఖ్యలు చేయడంతో వారు ఖరారు కానట్టుగానే భావించాల్సి ఉంటుంది. పలానా నియోజకవర్గానికి పలానా అభ్యర్థికి కచ్చితంగా సీటు వస్తుందని పార్టీ శ్రేణులు చెప్పుకోవడమే గాని అధిష్టానం మాత్రం అధికారికంగా ఏమీ ప్రకటించలేదు. జిల్లాలో మూడు, నాలుగు చోట్ల అభ్యర్థులను మారుస్తారని జోరుగా ప్రచారం సాగింది. వీటిలో ప్రధానంగా ఎచ్చెర్ల, పాతపట్నం, ఆమదాలవలస నియోజకవర్గాల పేర్లు వినిపించాయి. ఆ నియోజకవర్గాల్లో ఇప్పటివరకు ఎటువంటి మార్పులు చోటు చేసుకోలేదు. వారే మళ్లీ పోటీ చేస్తారా? లేదా? కొత్త వారికి అవకాశం ఇస్తారా? అనేది ఇంకా తేల్లేదు. ఇదిఇలా ఉండగా కొద్ది రోజుల కిందట జిల్లాకు సంబంధించి ఒక ఎంపీ, రెండు అసెంబ్లీ స్థానాల్లో సమన్వకర్తలను నియమిస్తూ... పార్టీ అధిష్టానం జాబితా విడుదల చేసింది. పార్టీ శ్రేణుల ఊహలకు అందని విధంగా జడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయను ఇచ్ఛాపురం నియోజకవర్గానికి సమన్వయకర్తగా నియమించడం అందరిన్నీ ఆశ్చర్యపరిచింది. టెక్కలిలో అప్పటివరకు నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న దువ్వాడ వాణిని తప్పించి మళ్లీ దువ్వాడ శ్రీనుకే బాధ్యతలను అప్పగించింది. శ్రీకాకుళం ఎంపీ స్థానానికి పేరాడ తిలక్‌ను నియమించడం ద్వారా అధిష్టానం అనూహ్య నిర్ణయం తీసుకుంది. ఇది ఇలా ఉండగా పార్టీ ఉత్తరాంధ్ర రీజనల్ కో-ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి పార్టీ ఇటీవల నియమించిన సమన్వయకర్తలంతా అభ్యర్థులు కారంటూ వ్యాఖ్యలు చేయడంతో శ్రేణుల్లో కొంత గందరగోళానికి దారి తీసింది. వీరినీ మళ్లీ మారుస్తారా? లేక కొనసాగిస్తారా? అనే చర్చ పార్టీ వర్గాల్లో సాగుతోంది.

జిల్లాలో ప్రధానంగా పాతపట్నం, ఎచ్చెర్ల, ఆమదాలవలస నియోజవర్గాల్లోని వైసిపి శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. శాసనస స్పీకర్ తమ్మినేని సీతారాం, పాతపట్నం, ఎచ్చెర్ల ఎమ్మెల్యే రెడ్డి శాంతి, గొర్లె కిరణ్‌కుమార్‌లకు వ్యతిరేకంగా ఇటీవల కాలం వరకు నియోజవర్గంలో ఏదో రకమైన అసమ్మతి కార్యకలాపాలు సాగుతూ వచ్చాయి. పార్టీ అధిష్టానం అభ్యర్థుల కసరత్తు ప్రారంభించిన తర్వాత అసమ్మతి వర్గం కొంత వేచి చూసే ధోరణి ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తోంది. అధిష్టానం ఆయా స్థానాల్లో వారే పేర్లను ప్రకటిస్తే రోడ్డెక్కడం ఖాయమని పార్టీ శ్రేణుల్లో చర్చ సాగుతోంది. పాతపట్నంలో మేం సిద్ధం... బూత్ సిద్ధం సమావేశానికి నియోజకవర్గ ముఖ్య నాయకులెవరు హాజరు కాకపోవడం నియోజకవర్గంలో నెలకొన్న అసమ్మతి తీవ్రతను తెలియజేస్తోంది. ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించే బూత్ కమిటీ సభ్యులు సైతం గైర్హాజరు కావడం పరిస్థితి చేయిదాటిపోతుందనడానికి సంకేతంగా కనిపిస్తోంది. దీనిపై పార్టీ అధిష్టానం ఏం నిర్ణయం తీసుకుందో అంతా ఎదురుచూస్తున్నారు.

జనసేనతో కలిసి పోటీ చేస్తున్న టిడిపి మూడు స్థానాల అభ్యర్థులను ప్రకటించింది. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు టెక్కలి స్థానం ఖరారు చేయగా, జిల్లా పార్టీ అధ్యక్షుడు కూన రవికుమార్‌కు ఆమదాలవలస, ఇచ్ఛాపురం నియోజకవర్గానికి బెందాళం అశోక్‌కు బెర్త్ కన్ఫర్మ్ అయింది. జనసేనలో ఆశావహులు లేకపోవడం, టిడిపిలో గ్రూపుల పోరు లేకపోవడంతో ఈ మూడు స్థానాలకు అభ్యర్థులను కేటాయించడం టిడిపి తేలికయింది. టిడిపి ప్రకటించబోయే తదుపరి జాబితా ఆ పార్టీకి ఒక పరీక్షలా మారనుంది. శ్రీకాకుళం, ఎచ్చెర్ల, నరసన్నపేట, పలాస, పాతపట్నం నియోజకవర్గాల్లో ఆశావహులు కనిపిస్తున్నారు. శ్రీకాకుళం, ఎచ్చెర్ల, పాతపట్నం నియోజకవర్గాల్లో చాలా తీవ్రంగా టిక్కెట్ కోసం పోటీ పడుతున్న నాయకులు ఉన్నారు. దీంతో అభ్యర్థుల ఎంపిక అధిష్టానానికి కొంత ఇబ్బందిగా మారనుంది. ఆశావహులకు టిక్కెట్ నిరాకరిస్తే మాత్రం వారు పార్టీ నిర్ణయించిన అభ్యర్థులను సైతం ఓడించేందుకు వెనుకాడరు. ఈ నేపథ్యంలోనే పార్టీ అధిష్టానం రకరకాల సర్వేల ద్వారా సమాచారాన్ని క్రోడీ కరిస్తోంది. మరో వైపు బిజెపితో పొత్తు అంశం తేలకపోవడంతో మలి జాబితా వెలువరించడానికి మరికొద్ది రోజుల సమయం పడొచ్చని పార్టీ వర్గాలు చెప్తున్నాయి. జిల్లాలో బిజెపి ప్రభావం ఏమీ లేకపోయినా, జిల్లాలో ఒక్క సీటు కేటాయించకపోయినా ఇతర జిల్లాల్లో కేటాయించే అవకాశం ఉండటంతో టిడిపి వేచి చూసే ధోరణి అవలంబిస్తోంది. దీంతో టిడిపి ఇన్‌ఛార్జులు, ఆశావహులు అంతా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిరణ్ కుమార్

ఎన్నికలకు సిద్ధం

ప్రజాశక్తి- లావేరు

రానున్న సార్వత్రిక ఎన్నికలకు కార్యకర్తలు, నాయకులు సిద్ధంగా ఉండాలని ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం లావేరులో కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మేము సిద్ధం మా బూత్ సిద్ధం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఐదేళ్లలో సిఎం జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పెద్దఎత్తున ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత బూత్ ఇన్‌ఛార్జులు, నాయకులు, కార్యకర్తలపై ఉందన్నారు. ఎచ్చెర్లలో మళ్లీ వైసిపి జెండా ఎగరాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి రొక్కం బాలకృష్ణ, జెడ్‌పిటిసి ఎం.సీతంనాయుడు, జెసిఎస్ ఇన్‌ఛార్జి మీసాల శ్రీనువాసరావు, రాజనాయుడు, దేశెట్టి తిరుపతిరావు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరమణ

టిడిపి పూర్వ వైభవానికి కృషి

ప్రజాశక్తి- మెళియాపుట్టి

రానున్న ఎన్నికల్లో టిడిపి, జనసేన సమైక్యంగా ముందుకు వెళ్లి గెలుపునకు కలిసికట్టుగా కృషి చేయాలని పాతపట్నం మాజీ ఎమ్మెల్యే కలమట వెంకట రమణమూర్తి పిలుపునిచ్చారు. శనివారం గొప్పిలిలో క్లస్టర్ ఇన్‌ఛార్జి, బూత్ ఇన్‌ఛార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. రానున్నది టిడిపి, జనసేన ప్రభుత్వమేనని, టిడిపి, జనసేన నాయకులు గ్రామాల్లో కలిసికట్టుగా పనిచేసి గెలిపించాలని కోరారు. టిడిపి, జనసేన మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు భాస్కర్ గౌడ, జిల్లా మహిళా ఉపాధ్యక్షులు బూర్ల లలిత కుమారి, బమ్మిడి భాస్కరరావు, కోట తిరుపతిరావు, మాలతి, ఢిల్లీరావు, హనుమంతు చంద్రశేఖర్, విష్ణు ప్రసాద్ పండా పాల్గొన్నారు.


మాట్లాడుతున్న లక్ష్మణమూర్తి

పోలింగ్ కేంద్రాల్లో లోపాలు గుర్తించాలి

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

బిఎల్‌ఒలు పోలింగ్ కేంద్రాలు పరిశీలించి లోపాలుంటే తెలియజేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎస్.వి.లక్ష్మణమూర్తి అన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో శనివారం నియోజకవర్గం పరిధిలో ఎంపిడిఒ, పోలీస్, రెవిన్యూ శాఖలతో వేరువేరుగా సమావేశం నిర్వహించారు. సోమవారం అన్ని రాజకీయ పార్టీలు, విలేకరులతో సమావేశం ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఆయనతో పాటు తహశీల్దార్ ఎల్.రామారావు ఉన్నారు.


తాగునీటి ట్యాంకర్లను ప్రారంభిస్తున్న చైర్మన్ గిరిబాబు

తాగునీరు సరఫరా

ప్రజాశక్తి- పలాస

వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం ఐదు నీటి ట్యాంకర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలో చాలా ప్రాంతాల్లో తాగునీటి కోసం ప్రజలు కష్టాలు పడుతున్నారని గుర్తించి ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నామని తెలిపారు. ప్రజలు తాగునీరు కోసం ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ టి.నాగేంద్ర కుమార్, మున్సిపల్ ఎఇ అవినాష్, వైస్ చైర్మన్ మీసాల సురేష్ బాబు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




మాట్లాడుతున్న మలయవాసిని

సాహిత్యంలో విలువలు గుర్తించాలి

టెక్కలి: మానవతా విలువలు కాపాడుకునేందుకు సాహిత్యంలో ఉన్న విలువలను గుర్తించే విధంగా విద్యార్థుల చదువులు సాగాలని ఆంధ్రా యూనివర్సిటీ విశ్రాంత ఆచార్యులు డాక్టర్ కోలవెన్ను మలయవాసిని అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం సాహిత్యంలో మానవతా విలువలు అనే అంశంపై నిర్మించిన సెమినార్‌లో పాల్గొని మాట్లాడారు. వాట్సాప్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రాం, యూట్యూబ్ వంటి యాప్‌ల ద్వారా ప్రపంచం ఎక్కడికో వెళ్లిపోతుందన్నారు. ఇదే నిజమని నమ్ముతున్న యువత వాటికి దాసోహమవుతుందన్నారు. ఉమెన్ ఎంపవర్‌మెంట్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తెంబురు గోవిందమ్మ, భౌతికశాస్త్ర ఆచార్యులు కోలవెన్ను విఠలరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బేపల సతీష్‌కుమార్, తెలుగు కథల రచయిత మూల తాతయ్య, విశ్వజ్యోతి కళాశాల ప్రిన్సిపాల్ దుప్పల రవికుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సైన్స్ ప్రయోగాలపై ఆసక్తి

నరసన్నపేట: స్థానిక నారాయణ హైస్కూల్‌లో శనివారం సైన్స్‌ఫేర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎంఇఒ ఉప్పాడ శాంతారావు పాల్గొని విద్యార్థులు తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచి సైన్స్ ప్రయోగాల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. విద్యార్థులు తయారు చేసిన చంద్రయాన్ నమోనా, అయోధ్య రామమందిరం ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో నారాయణ హైస్కూల్ ఎజిఎం ఐ.రమేష్, ప్రిన్సిపాల్ ఎ.రమేష్, ఎఒ రామకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


విద్యార్థినులతో మాట్లాడుతున్న తల్లిదండ్రులు

పేదలకు ఇళ్లు అందించడమే లక్ష్యం


ఇచ్ఛాపురం : ఇళ్ల పట్టాలను అందజేస్తున్న వైస్ చైర్‌పర్సన్ భారతీ దివ్య

ప్రజాశక్తి- కొత్తూరు

స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో శనివారం పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి మండలంలోని 423 మంది అర్హులైన మహిళలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ. సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదలందరికి ఇళ్లు అందించడమే సిఎం జగన్మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. అంతకు ముందు నేరడి పంచాయతీ పరిధి ఎన్నిరామన్న పేటలో గడప గడపకు కార్యక్రమంలో భాగంగా సిమెంట్ రహదారిని మంజూరు చేశారు. నిర్మాణం పూర్తి కావడంతో ఆమె ప్రారంభించారు. అలాగే ఆ గ్రామానికి చెందిన 50 మంది టిడిపి నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో వైసిపిలో చేరారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎం.వి.ప్రసాద్, ఎన్.సత్య నారాయణ, సర్వేయర్ వెంకట రమణ పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ, సర్పంచ్‌లు పడాల కృష్ణవేణి, కుంచాల రత్నాలు, పి.సాధుబాబు, జెడ్‌పిటిసి భాగ్యవతి, ఎంపిటిసి రత్నకుమారి, లక్ష్మీ నారాయణ, వైసిపి నాయకులు లోతుగెడ్డ తిరుపతిరావు, ఆనందరావు, పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: మండలం ముచ్చింద్ర పంచాయతీ, బేసుగాని పేటలో జగనన్న కాలనీ లబ్ధిదారులకు 65 మందికి ఇళ్ళ పట్టాలను మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అందజేసారు. కార్యక్రమంలో ఎంపిపి బోర పుష్ప, జెడ్‌పిటిసి ఉప్పడ నారాయణమ్మ, నియోజకవర్గ జెసిఎస్ కన్వీనర్ రంపత్ని చిట్టిబాబు, మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మండల జెసిఎస్ అధ్యక్షులు ఆశి పురుషోత్తం, సాలిన ఢిల్లీరావు, కారంగి మోహనరావు, నూకయ్య రెడ్డి పాల్గొన్నారు.

కవిటి: మేజర్ పంచాయతీ పరిధిలో 191 మందికి ఇంటి స్థలం రిజిస్ట్రేషన్ హక్కు పత్రాలను సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు పూడి లక్ష్మణరావు తహశీల్దార్ ఎం.లత, ఎంపిడిఒ శ్రీనివాస రెడ్డితో కలిసి శనివారం అందజేశారు.


కొత్తూరు : ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ మెంబర్ పాండవ చంద్రశేఖర్, ఎంపిటిసి పూడి నీలాచలం, బెందాలం రమణమూర్తి, బర్ల నాగభూషణం, దేవాడ దుర్యోధన, ఇఒపిఆర్‌డి శివాజీ పానిగ్రాహి, ఇఒ వీరభద్రస్వామి, విఆర్‌ఒలు నారాయణ, ప్రశాంతి, వ్యవసాయ సహాయకురాలు సమన్వయ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: నిరుపేదల సొంతింటి కల నెరవేర్చిన ఘనత సిఎం జగన్ మోహన్ రెడ్డికే దక్కిందని మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ ఉలాల భారతీ దివ్య అన్నారు. 16, 17 వార్డు పరిధిలో లాలాపేట సచివాలయంలో 80 మందికి రత్తకన్న జగనన్న కాలనీలో ఇల్లు పట్టాలు అందించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బలివాడ ప్రకాష్ పట్నాయక్, 17వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి టెంక లోకేష్, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి- కవిటి

మండలంలో కొత్తగా ఏర్పాటు చేసిన సబ్‌స్టేషన్ కోసం రాజపురం నుంచి వేస్తున్న 33 కెవి లైన్ పనుల నిమిత్తం ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఇఇ జి.ప్రసాద్ ప్రకటనలో తెలిపారు. కవిటి, కొత్తూరు, గొండ్యాలపుట్టుగ, ప్రగడపుట్టుగ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

పొందూరు: మండలం పరిధి పొందూరు, లోలుగు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో 33/11 కెవి విద్యుత్‌లైన్‌లో మరమ్మతులు నేపథ్యంలో ఆదివారం పొందూరు, రాపాక, కోటిపల్లి, వి.ఆర్.గూడెం, తండ్యాం, మలకాం, కొంచాడ, లోలుగు, దల్లిపేట, బురిడికంచరాం, నందివాడ, కేశవదాసు పురం, బాణాం గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకూ విద్యుత్ నిలుపుదల చేస్తున్నట్టు ఇఇ ఎస్.బయ్యన్నాయుడు, ఎఇ దుర్గాప్రసాద్ తెలిపారు.

వైసిపిలో పలువురు చేరిక

సోంపేట: మండలంలో ఉప్పలంకు చెందిన బి.తులసి దాస్, లింగరాజు, సింహాచలంతో పాటు సుమారు పది కుటుంబాలు శనివారం మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్ సమక్షంలో వైసిపిలో చేరారు. వారికి పార్టీ కండువాలు వేసి సాయిరాజ్ ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సిఎం జగన్మోహన్ రెడ్డి పరిపాలనకు ఆకర్షితులమై పార్టీలో చేరినట్లు తెలిపారు కార్యక్రమంలో ఎంపిపి ఎన్.దాసు, నాయకులు భాస్కరరావు, శ్రీకృష్ణ, మాధవరావు, పాపారావు, బాబురావు పాల్గొన్నారు

కాంగ్రెస్‌తోనే ఒపిఎస్ అమలు

టెక్కలి : ఉపాధ్యాయులు, ఉద్యోగుల చిరకాల కోరిక ఒపిఎస్ విధానం అమలు చేసే బాధ్యత కాంగ్రెస్ పార్టీ మీదనే ఉందని డిసిసి అధ్యక్షులు డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు అన్నారు. శనివారం డిసిసి కార్యాలయంలో యుటిఎఫ్ ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. సిపిఎస్‌ని రద్దు చేసి ఒపిఎస్ సాధన కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని ఉద్యోగులు గుర్తించాలన్నారు. పెన్షన్ దేశ సేవ చేసినందుకు ఉద్యోగులకు ప్రభుత్వం కల్పించే భరోసాగా కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న అనేక ప్రాంతాల్లో ఒపిఎస్ అమలవుతుందన్నారు. పరమేశ్వరరావును కలిసిన వారిలో యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కురమాన దాలయ్య, సీనియర్ నాయకులు పాలవలస ధర్మారావు, టెక్కలి మండల శాఖ ప్రధాన కార్యదర్శి తమ్మినేని వైకుంఠరావు పాల్గొని యుటిఎఫ్ ప్రచురించిన ఒపిఎస్ సాధన పుస్తకాన్ని అందించారు.


విచారణ చేస్తున్న అధికారులు

బిఎల్‌ఒపై విచారణ

ప్రజాశక్తి- పొందూరు

మండలం తాడివలస పంచాయతీలో 134వ పోలింగ్ బూత్ బిఎల్‌ఒ, గ్రామ సచివాలయ మహిళా సంరక్షణా సెక్రటరీ కె.ఉమామహేశ్వరిపై సర్పంచ్ తమ్మినైన మణెమ్మతో పాటు పలువురు ఎన్నికల సంఘానికి చేసిన ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం స్థానిక సచివాలయంలో ఇఆర్‌ఒ అప్పారావు, తహశీల్దార్ ఎం.పాల్‌కిరణ్ విచారణ చేపట్టారు. బిఎల్‌ఒ స్వగ్రామం తాడివలస కావడంతో పాటు, ఆమె గ్రామంలో ఒక రాజకీయ కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో ఎన్నికల ప్రక్రియలో పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో ఓటర్లపై ప్రభావితం చేసే అవకాశం ఉందంటూ ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు సచివాలయంలో గ్రామస్తులతో విచారణ జరిపి నివేదికను ఉన్నతాధికారులకు, ఎన్నికల సంఘానికి నివేదించనున్నట్లు తహశీల్దార్ పాల్‌కిరణ్ పేర్కొన్నారు. ఈ విచారణలో సిఎస్ డిటి వెంకటేశ్వర రామానుజులు పాల్గొన్నారు.

అరసవల్లి సందర్శన

శ్రీకాకుళం అర్బన్: అరసవల్లి సూర్యనారాయణస్వామి ఆలయాన్ని పంచాయతీ రాజ్‌శాఖ చీఫ్ ఇంజినీర్ ఎం.కృష్ణారెడ్డి శనివారం సందర్శించారు. నంద్యాలకు చెందిన ఈయన బంధువులు బి.నారాయణరెడ్డి, నాగ సుబ్బమ్మ దంపతుల తరుపున ఆలయాభివృద్ధికి రూ.లక్ష చెక్కును ఆలయ జూనియర్ అసిస్టెంట్ బి.ఎస్.చక్రవర్తికి అందజేశారు. ముందుగా వారికి ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతించారు. ఆలయంలో స్వామివారి సేవల్లో పాల్గొన్న అనంతరం అనివేటి మండపంలో చిత్రపటాన్ని అందజేశారు. ఈయన వెంట పంచాయతీరాజ్ ఇంజినీర్ల సంఘం అధ్యక్షులు కెసిహెచ్ మహంతి పాల్గొన్నారు. అలాగే ఉద్యోగుల సంఘం నాయకులు కె.సూర్యనారాయణ దంపతులు అరసవల్లిని దర్శించుకున్నారు.

రైతు సంక్షేమ నాయకుడు వైఎస్ఆర్

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు, రాయితీలు కల్పించి రైతుల మనసులు దోచుకున్న నాయకులు దివంగతనేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఎంపిపి రోణంకి ఉమామల్లేశ్వరరావు, వ్యవసాయ కమిటీ చైర్మన్ పుణ్యావతి అన్నారు. స్థానిక వైసిపి నాయకులతో కలిసి శనివారం స్థానిక రైతు బజారు అవరణలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని అవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల బాగుకోరే నాయకుడు రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి దుక్క రోజా, ఎఎంసి వైస్ చైర్మన్ బొడ్డు వెంకటరమణ, వైసిపి నాయకులు రామిరెడ్డి, సర్పంచ్ కాళ్ల సంజీవరావు, అన్నెపు రామారావు, కె.శ్రీను పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

ప్రజాశక్తి- పోలాకి

పోలియో మహమ్మారి నుంచి చిన్నారులను కాపాడుకునేందుకు ప్రతిఏటా ప్రభుత్వం పల్స్‌పోలియో కార్యక్రమం చేపడుతోంది. దీనిలో భాగంగా పిహెచ్‌సిలో వాక్సినేటర్ శిక్షణ జరిగింది. ఈ శిక్షణలో భాగంగా ఆరోగ్య కేంద్ర పరిధిలో 65 గ్రామాల్లో 27 బూత్‌ల పరిధిలో ఐదేళ్లలోపు పిల్లలందరికీ పోలియో చుక్కల మందు అందించనున్నామని వైద్యాధికారి డాక్టర్ శ్రీనాథ్, ఆరోగ్య విస్తరణాధికారి నల్లి రవికుమార్ ప్రకటనలో తెలిపారు. ముగ్గురు రూట్ సూపర్‌వైజర్లు, ఒక సంచార బృందం, 13 మంది ఎంఎల్‌హెచ్‌పిలు, 12మంది ఎఎన్ఎంలు, 47 మంది ఆశా కార్యకర్తలు, 69 మంది అంగన్వాడీలు పల్స్‌పోలియో కార్యక్రమంలో పాల్గొంటారన్నారు. పిహెచ్ఎన్ ఎం.ఈశ్వరమ్మ, శేఖర్, లక్ష్మి, అంగన్వాడీ సూపర్‌వైజర్లు దుర్గమ్మ, శ్రీదేవి, ఎఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్‌లు, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కవిటి: ఐదేళ్లలోపు చిన్నారులకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని ప్రగడపుట్టుగ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు డి.నీరజ, ఎం.బాలకృష్ణ అన్నారు. పోలియో


కవిటి : ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

చుక్కలపై అవగాహన కల్పిస్తూ శనివారం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఆశా కార్యకర్త బి.ఇందిర పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: 3న జరగనున్న పల్స్‌పోలియో చుక్కలు ప్రతి చిన్నారి సద్వినియోగం చేసుకోవాలని రోటరీ ప్రతినిధులు కోరారు. రోటరీ క్లబ్, మున్సిపాలిటీ, అర్బన్ హెల్త్ సెంటర్, ప్రైమరీ హెల్త్ ఆధ్వర్యంలో పోలియో చుక్కల మందు (వ్యాక్సిన్) పంపిణీ కార్యక్రమానికి సన్నాహాలు చేయడం జరిగిందన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో రోటరీ ప్రతినిధులు రోహిత్, రాజ్ కుమార్, దినేష్, షణ్ముఖ, డాక్టర్ వ్యాధ వ్యాస, డాక్టర్ మోహన్ పాల్గొన్నారు.

ఆర్‌బికెల వద్ద ఈ-క్రాప్ జాబితాలు

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం

మండలంలో ప్రతి రైతు భరోసా కేంద్రాల వద్ద రబీ ఈ-క్రాప్ జాబితను ప్రదర్శించడం జరిగిందని మండల వ్యవసాయాధికారి భార్గవి తెలిపారు. అలాగే ప్రతి అర్‌బికెలో గ్రామసభ నిర్వహించి గ్రామ సర్పంచ్, ఎంపిటిసిలు, రైతుల సమక్షంలో ఈ-క్రాప్ జాబితాను రైతులకు చదివి వినిపించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా తేలుకుంచిలో గ్రామసభకు హాజరై మాట్లాడుతూ మార్చి 1నుంచి 3 వరకు ప్రతి ఆర్‌బి కెలో ఈ-క్రాప్ ముసాయిదా జాబితా అందుబాటులో ఉంటుందన్నారు. ఈ-క్రాప్ నమోదు చేసుకున్న వారికి మాత్రమే క్రాప్ ఇన్సూరెన్స్, పంట నష్టం, పంట రుణాలు, సున్నావడ్డీ మంజూరు, పంట అమ్ముకోవడానికి వీలుంటుందని, ఏమైనా అభ్యంతరాలంటే లిఖిత పూర్వకంగా రైతు భరోసా కేంద్రాల వద్ద తెలియజేయాలన్నారు. తుది జాబితాను 7న ఆర్‌బికెలో అందుబాటులో ఉంటాయని, తుది జాబితా వచ్చాక ఎటువంటి మార్పులు, చేర్పులు ఉండవని రైతులకు వివరించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

మెళియాపుట్టి: రబీ కాలంలో నమోదు చేసిన ఈ పంట వివరాలను సామాజిక తనిఖీ నిమిత్తం రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించడం జరిగిందని మండల వ్యవసాయాధికారి ధానకర్ణుడు తెలిపారు. రైతు వేసుకున్న పంటలకు ఎటువంటి సవరణలు ఉన్నా 5వ తేదీలోగా రైతు భరోసా కేంద్ర అధికారిని సంప్రదించాలని సూచించారు.

జాబ్‌మేళాలో 132 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

ప్రభుత్వ పురుషుల కళాశాల నోడల్ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యాన శనివారం జాబ్‌మేళా నిర్వహించారు. ఈ మేళాలో జిల్లాలోని వివిధ కళాశాలకు చెందిన 550 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ ఫెస్టులో 19 కంపెనీలు ఆన్‌లైన్ విధానంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. 14 కంపెనీల ప్రతినిధులు నేరుగా హాజరై ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. 132 మంది యువకులకు ఈ ఎంపికలో ఉద్యోగావకాశాలు దక్కాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ తెలిపారు. తొలిసారిగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో ఒకేసారి జాబ్ ఫెస్ట్ నిర్వహించామని చెప్పారు. కార్యక్రమంలో నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లత, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పోలినాయుడు, డాక్టర్ హరిత, జెకెసి కో-ఆర్డినేటర్ వై.మణికుమార్ పాల్గొన్నారు.

పలాస: ఉద్యోగమే లక్ష్యంగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో విద్య


ఇంటర్వ్యూలో పాల్గొన్న అభ్యర్థులు

అందించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ గోవిందమ్మ అన్నారు. శ్రీకాకుళం మెన్స్ డిగ్రీ కళాశాలలో జరిగిన జాబ్ మేళాలో పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థులు 21 మంది హాజరు కాగా 10 మంది సెలెక్ట్ అయ్యారు. నలుగురు విద్యార్థులకు డెక్కన్ కెమికల్స్‌లో ఉద్యోగం వచ్చిందని, మిగిలిన ఆరుగురికి ఐసిఐసిఐ బ్యాంకులోఉద్యోగం వచ్చినట్టు ఆమె తెలిపారు.

సంఘ బలోపేతానికి కృషి

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో జనాభాలో అధిక శాతం భాగస్వామ్యమున్న గొర్రెల పెంపకందార్లకు ప్రభుత్వం నుంచి అనేక రకాలైన సంక్షేమ పథకాలు అందించడంతో పాటు క్షేత్ర స్థాయిలో సంఘాల బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని గొర్రెల పెంపకందారుల సంఘం చైర్మన్ రాపాక చిన్నారావు అన్నారు. జిల్లా పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం చైర్మన్‌కు దుశ్శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు బూర పాపారావు, పి.అప్పలస్వామి, పశుసంవర్ధకశాఖ జెడి డాక్టర్ ఎం.కిషోర్, ఎడి డాక్టర్ బమ్మిడి యోగేశ్వరరావు, డివిజన్ ఉప సంచాలకులు డాక్టర్ ఎం.జగన్నాథం, ఉపసంచాలకులు, వెటర్నరీ పాలిక్లినిక్ డాక్టర్ పి.టి.మనోజ్‌కుమార్, ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ కంచరాన రాజగోపాల రావు, జనరల్ సెక్రటరీ డాక్టర్ పి.చంద్రశేఖర్, పొందూరు సహాయ సంచాలకులు డాక్టర్ పి.ఎస్.జి.బాలకృష్ణ, వెటర్నరీ డాక్టర్ల సంఘం ప్రెసిడెంట్ డాక్టర్ డి.శ్రీకాంత్ పాల్గొన్నారు.


దీక్షల్లో పాల్గొన్న చిన్న బల్లిపుట్టుగ గ్రామస్తులు


66వ రోజుకు దీక్షలు

ప్రజాశక్తి- కవిటి

తమ బిడ్డల ఉన్నత చదువులు, యువతీ, యువకుల ఉద్యోగ అన్వేషణ కోసం తమకు తప్పనిసరిగా కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాల్సిందేనని బెంతు ఒరియాలు స్పష్టం చేశారు. అంతవరకు తమ పోరాటం ఆగదని హెచ్చరించారు. తమజాతి గుర్తింపు, తమ భవిష్యత్ భరోసా కోసం బెంతు ఒరియాలు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు 66వ రోజుకు చేరుకున్నాయి. శనివారం దీక్షలో చిన్న బల్లిపుట్టుగ గ్రామస్తులు పాల్గొని తమ సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ తమజాతికి గుర్తింపు లేకపోవడంతో విద్యార్థుల ఉన్నత చదువులు, నిరుద్యోగుల ఉపాధి గాల్లో పెట్టిన దీపంలా మారిందన్నారు. తమ జాతి ప్రభుత్వ పథకాలకు కూడా దూరమవుతుందని తెలిపారు. కార్యక్రమంలో రఘు జెన్న, చింతరాజు, దొండ్య సన్నో, శివ బిసాయి, సిద్ధు దలై, లోక్నాథ్, మాధవ, దయానిధి, దుదిస్టి పాల్గొన్నారు.

తాగునీరు అందించడమే ధ్యేయం

వజ్రపుకొత్తూరు: వైసిపి ప్రభుత్వంలో ప్రతి ఇంటికి తాగునీరు అందించడం ధ్యేయమని ఎంపిపి ప్రతినిధి ఉప్పరపల్లి ఉదయ్ కుమార్ అన్నారు. గుల్లలపాడులో రూ.9.80 లక్షలతో నిర్మించిన ఇంటింటికి తాగునీరు పథకాన్ని శనివారం ప్రారంభించి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.700 కోట్లతో శుద్ధిజల ప్రాజెక్టుకు అంకురార్పణ జరిగిందన్నారు. మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. కార్యక్రమంలో


పథకాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి ప్రతినిధి

పిఎసిఎస్ చైర్మన్ దువ్వాడ మధుకేశవరావు, పి. గురయ్యానాయుడు, ఎంపిటిసి ప్రతినిధి కె.ఢిల్లేశ్వరరావు, పిఎసిఎస్ డైరెక్టర్ బగాది హరికృష్ణ, సచివాలయ కన్వీనర్ శ్రీకాంత్, ఉప సర్పంచ్ శ్రీను, సైని కేశవ పాల్గొన్నారు.

చదువును బాధ్యతగా భావించాలి

రణస్థలం రూరల్: చదువును బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలని ఎంఇఒలు త్రినాధరావు, లావణ్య అన్నారు. మండలంలోని కోష్ట జంక్షన్‌లో నారాయణ స్కూల్‌లో శనివారం ఏర్పాటుచేసిన ఫెర్‌వెల్ డే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను పొందిన విద్యార్థులు మాత్రమే భవిష్యత్‌లో రాణిస్తారన్నారు. సమాజం పట్ల, కుటుంబం పట్ల బాధ్యతగా వ్యవహరించి దేశాభివృద్ధికి పాటు పడాలని కోరారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ఎఎస్ఐ రమణమూర్తి, ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ సంతోష్, సర్పంచ్ పిసిని చిన్నం నాయుడు, మాజీ సర్పంచ్ జగన్నాథం నాయుడు, సర్పంచ్ ప్రతినిధి లక్ష్మణరావు, హరికష్ణ, స్కూల్ డైరెక్టర్ కెల్ల మంజు భార్గవి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి ఇద్దరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- రణస్థలం రూరల్

మండలం పైడిభీమవరం జాతీయ రహదారిపై అగి ఉన్న ఐచర్ వ్యాన్‌ను ఢీకొని పప్పు శివ (19) అనే యువకుడు అక్కడిక్కడే మృతి చెందాడు. జె.ఆర్.పురం పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలు మేరకు శ్రీకాకుళం వైపు నుంచి విశాఖపట్నం వైపుగా పైడిభీమవరంలోని జాతీయ రహదారిపై అరబిందో పరిశ్రమ ఎదుట అగియున్న ఐచర్ వ్యాన్‌ను వెనుకనుంచి ద్విచక్ర వాహనం అతివేగంగా వచ్చి బైక్ ఢీకొంది. బైక్ నడుపుతున్న శివ అక్కడిక్కడే మృతి చెందగా, వెనుక కుర్చొన్న భాస్కరరావు, హేమంత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే అరబిందో అంబులెన్స్‌పై జిల్లా సర్వజనాస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. మృతుడు శివ స్వగ్రామం జి.సిగడాం గ్రామం. తల్లిదండ్రులు లక్ష్మి, లక్ష్మణరావు, తమ్ముడు ఉన్నాడు. గాయపడిన భాస్కరరావు జి.సిగడాం మండలం చెట్టు పొదిలాం కాగా, ముద్దాడ హేమంత్ కుమార్ జాడ. ఈ ముగ్గురు స్నేహితులు కావడంతో పూసపాటిరేగ మండలం గోవిందపురం వెళ్లేందుకు వస్తుండగా పైడిభీమవరం వద్ద ఈ ప్రమాదం జరిగింది. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు జె.ఆర్.పురం ఎస్ఐ కూన గోవిందరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీకాంత్ పరామర్శ

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలం గొడ్డ గ్రామంలో రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ శనివారం పర్యటించారు. గొడ్డ గ్రామానికి చెందిన ఎంఇఒ ఎస్.దేవేంద్రరావు తల్లి గంగమ్మ ఇటీవల మరణించడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించారు. వైస్ ఎంపిపి ఎస్.ఆదినాయుడు కుమారుడు ఎర్నెస్ పాల్ అనారోగ్యానికి గురికావడంతో ఆయనను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈయనతో పాటు మండల వైస్ ఎంపిపి ప్రతినిధి పాడి అప్పారావు, సర్పంచ్‌లు పెద్దింటి చందర్రావు, ఎస్.గౌరీస్, పి.అప్పారావు, జె.కన్నబాబు, కైలాసరావు, వాభ జగన్, వెంకటరావు, నాయకులు పాల్గొన్నారు.


రజనీకాంతరావును సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

'న్యూ సెంట్రల్ స్కూల్' వార్షికోత్సవం

శ్రీకాకుళం అర్బన్ : నగరంలోని పి.ఎన్. కాలనీలో ఉన్న న్యూ సెంట్రల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో విశ్రాంత జాయింట్ కలెక్టర్ పి.రజనీకాంతరావు జెండాను ఆవిష్కరించారు. ఎన్‌సిఎస్ వ్యవస్థాపకులు, రెడ్‌క్రాస్ చైర్మన్ పి.జగన్మోహనరావు, స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ పి.రమాకుమారి, డైరెక్టర్లు పి.శ్రీకాంత్, పి.శ్రీదేవి, ప్రిన్సిపాల్ బలివాడ మల్లేశ్వర రావు, పాఠశాల కో-ఆర్డినేటర్ వై.వి.ఎస్.ఎం.మూర్తి, సరోజిని, వెంకటరావు పాల్గొన్నారు. రజనీకాంతరావుకు దుశ్శాలువ కప్పి సన్మానించారు. చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

'నగరాల' అభివృద్ధికి కృషి

శ్రీకాకుళం అర్బన్ : నగరాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని కార్పొరేషన్ చైర్మన్ పాతిన శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని ప్రకాష్ నగర్ కాలనీలో శివశక్తి భవన్‌లో శనివారం సమావేశం నిర్వహించారు. నగరాల సంఘానికి సామాజికి భవన నిర్మాణానికి స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ పిళ్లా ఆనంద్‌కుమార్ పాత్రుడు, సంఘ జిల్లా కార్యదర్శి పండు రాజగోపాల్, కోశాధికారి బెవర వెంకట రవిశంకర్ ఇల్లిపిల్లి అప్పలరాజు పాల్గొన్నారు.

ఒపిఎస్ అమలు చేయాలి

టెక్కలి: రాష్ట్రంలో ఉద్యోగులకు అమలు చేస్తున్న సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఒపిఎస్ అమలు చేయాలని మండల యుటిఎఫ్ శాఖ డిమాండ్ చేసింది. శనివారం పట్టణంలో పలు గోడలపై రాతల ద్వారా తమ డిమాండ్‌ను తెలియజేశారు. రాజకీయ పార్టీలు తమ మేనిఫెస్టోలో ఒపిఎస్ అమలుపై నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు గణపతి, వైకుంఠరావు, జిల్లా ఉపాధ్యక్షులు కురమాన దాలయ్య, కోశాధికారి విజయ్ కుమార్, ధర్మారావు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

పోలాకి: ఈదులవలస మోడల్ స్కూల్‌లో 6వ తరగతి ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ పైడి ప్రవీణ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ 2024-25 ఏడాదికి ఈ నెల 31లోగా apms.ap.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మోడల్ స్కూల్ నందు ఏప్రిల్ 21న పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థులు రూ.75, ఒసి, బిసి విద్యార్థులు రూ.150 ఫీజు ఆన్‌లైన్‌లో చెల్లించాలని కోరారు. మరింత సమాచారం కోసం 8008282009, 9652730073 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ఇచ్ఛాపురం: స్థానిక ఆదర్శ పాఠశాల 2024-2025 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశం కొరకు దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా చేసుకోవాలని ప్రిన్సిపాల్ వైకుంఠరావు తెలిపారు. మరిన్ని వివరాలకు 9177458429 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

శ్రీనివాసరావుకు సన్మానం

లావేరు: రాష్ట్ర నగరాలు కార్పొరేషన్ చైర్మన్‌గా పోతిన శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించి శనివారం తొలిసారిగా జిల్లాకు రావడంతో మండలం సుభద్రపురం జంక్షన్‌లో శ్రీనివాసరావును పలువురు డైరెక్టర్లు, నగరాలు సంఘం నాయకులు, వైసిపి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ సిఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్‌లో నగరాలు సామాజికవర్గ సభ్యులు, పెద్దలను కలుపుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో రామారావు, పిల్ల ఆనందరావు, హనుమంతరావు, రమేష్, రాజ్‌గోపాల్, రవిశంకర్, దుర్గప్రసాద్ పాల్గొన్నారు.

బూత్ కమిటీల ఎన్నిక వేగవంతం

సోంపేట: ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో వైసిపి బూత్ కమిటీల ఎన్నిక ప్రక్రియ వేగవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే సాయిరాజ్ పిలుపునిచ్చారు. శనివారం కొర్లంలో ఎంపిటిసి గణపతి స్వగృహం వద్ద నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఎన్నికలకు సన్నద్ధం అయ్యేందుకు బూత్ కమిటీల ఎన్నిక ప్రక్రియ వీలైనంత త్వరగా పూర్తిచేయాలని సూచించారు.